**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 14.12.2018.**

# బ్యాంకులద్వారా జరిగే సైబర్ నేరాలపై ముందస్తు భద్రతా చర్యలపై వివిధ బ్యాంక్ అధికారులతో అవగాహనా సమావేశం

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ఖాతాదారులను ఆకర్షించి వారి దృష్టి మరల్చడం ద్వారా ప్రస్తుతం వ్యవస్థలో జరుగుతున్న సైబర్ నేరాలు, బ్యాంక్‌ల పేరుతో జరుగుతున్న ఆర్థికపరమైన మోసాలు వాటిని కట్టడి చేయడంలో తీసుకోవాల్సిన భద్రతాపరమైన చర్యలు, ముందస్తు జాగ్రత్తలపై విజయవాడ పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ది.14.12.18న విజయవాడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విజయవాడ నగరంలోని వివిద బ్యాంకర్లతో అవగాహనా సమావేశం నిర్వహించడం జరిగింది.

వివిధ ఆన్‌లైన్ షాపింగ్ వెబ్‌సైట్‌ల పేరుతో జరుగుతున్న మోసాలు, బ్యాంక్‌ల అకౌంటర్ల వద్ద అపరిచిత వ్యక్తులు చేసే మోసాలు, ఏటిఎం కేంద్రాల్లో జరిగే నేరాలు, ఓ.టి.పి. మరియు ఓ.టి.పి. లేకుండా జరుగుతున్న ఆర్థిక మోసాలు, నగదు రహిత లావాదేవీలు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ లావాదేవీలు, ఖాతాదారులకు సంబంధించి డీమానిటరైజేషన్ అనంతరం ఈ మధ్య కాలంలో ఆర్.బి.ఐ. క్రొత్త నిబంధనలు మరియు బ్యాంకర్ల పాత్ర అనే అంశాలపై ఈ సమావేశంలో చర్చించి పోలీస్ శాఖ పలు సూచనలు మరియు సలహాలు అందించడం జరిగింది. అలాగే వివిధ సమస్యల గురించి బ్యాంకర్ల సందేహాలు తెలుసుకోవడం మరియు త్వరితగతిన ఆ సమస్యలపై స్పందించి తక్షణ చర్యల గురించి చర్చించడం జరిగింది.

ఈ సమావేశంలో విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు మాట్లాడుతూ.... నిత్యం వివిధ పద్ధతులను అనుసరించి క్రొత్తతరహా సైబర్ నేరాలను పరిగణలోకి తీసుకుని బ్యాంక్‌లో ఖాతాదారుల నగదుకు భద్రత కల్పించి, వారికి నమ్మకం కలిగించి, మెరుగైన సేవలను అందించే భాధ్యత బ్యాంకర్లపై ఉందని తెలియజేశారు. డీమానిటరైజేషన్ అనంతరం నగదు రహిత లావాదేవీలు విరివిగా పెరిగిన తరుణంలో ప్రతి క్షణం అప్రమత్తంగా, బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఖాతారులు మోసాలకు గురైన సందర్భంలో ఆలస్యంగా పోలీస్‌కు సమాచారం అందజేస్తున్నారని, ఏదైనా మోసం జరిగిన వెంటనే డయల్ 100కు గాని, 4వ లయన్ యాప్ ద్వారా గాని, విజయవాడ సిటీ పోలీస్ వాట్సప్ నంబరు 7328909090, "చేరువ" నేర నియంత్రణ అవగాహన రథం లేదా మీ దగ్గరలో ఉన్న ఇంటర్‌సెప్టర్ వాహనంలో విధులు నిర్వహిస్తు సిబ్బందికి గానీ సమాచారం అందించిన పక్షంలో త్వరితగతిన నిందితులను పట్టుకునేందుకు ఆస్కారం ఏర్పడుతుందన్నారు. నేరస్థులను పట్టుకోవడం పోలీసు శాఖ కర్తవ్యమని అలాగే పోలీస్ శాఖకు కావలసిన సమాచారం అందించడం బ్యాంకర్ల బాధ్యతగా ఆయన తెలియజేశారు.

ముఖ్యంగా బ్యాంక్‌లలో అనుమానాస్పద ఖాతా నంబర్లు, మోసానికి పాల్పడిన వ్యక్తి ఖాతా నంబరు, మోసం చేసిన అనంతరం ఏ బ్యాంక్ నుండి నగదు డ్రా చేశాడు అనే అంశాలు పోలీసులకు తెలియజేసి నేరాలను అదుపు చేయడంతో పోలీస్ శాఖకు సహకరించాలని బ్యాంకర్లకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఖాతాదారుల నగదు భద్రతకు సంబంధించి డీమానిటరైజేషన్ అనంతరం ఆర్.బి.ఐ. ప్రవేశ పెట్టిన క్రొత్త నిభందనలను ప్రస్తావించారు. త్వరితగతిన సైబర్ నేరాలను చేధించి, నిందితులను పట్టుకునేందుకు టార్గెట్ పెట్టుకుని విజయవాడ పోలీసులు కృషి చేస్తున్నారని ఇప్పటి వరకు విజయవాడ నగరంలో జరిగిన మూడు సవత్సరాలలో 2016-60, 2017-145, 2018-88 సైబర్ నేరాలు నమోదు అయ్యామని, ఇప్పటి వరకు 15 శాతం కేసులను చేధించడం జరిగిందని, ముఖ్యంగా నేరగాళ్ళు విదేశియులు అవ్వడం లేదా మోసం చేసిన నేరగాళ్ళు దేశం వదిలి పారిపోవడం వలన నేరాలను తక్కువగా చేధించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

సమావేశంలో కార్యక్రమంలో విజయవాడ క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, డిసిపిలు శ్రీ వెంకటప్పల నాయుడు ఐపిఎస్, శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, ట్రాఫిక్ డిసిపి శ్రీ రవిశంకర్ రెడ్డి, సి.ఎస్.డబ్ల్యూ డిసిపి శ్రీమతి ఉదయ రాణి మరియు ఏడిసిపిలు, ఏసిపిలు, విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉన్న వివిధ బ్యాంక్‌ల అధికారులు పాల్గొన్నారు.

-- xx --